వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 7 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | వెల : రూ 10/-

## రాసిపెట్టుకో మరో పదేళ్లు

పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా

# మాదే అధికారం

### ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

- రాయలసీమ లిప్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్హాపూర్ పర్యటనలో సీఎం రేవంత్ ఉద్ఘాటన

**కొల్హాపూర్,-ప్రజా స్వేచ్ఛ**

పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును -మిగతా 3 లో





## నేను లోకేశ్‌ను కలవలేదు..

# కానీ కలిస్తే తప్పేంటి?

### మేం ఇద్దరం కూడా ఫ్రెండ్లీగా ఉంటాం



- లోకేశ్ నీలాగా ఏమైనా అంతర్ రాష్ట్ర దొంగనా..?
- లోకేశ్ నీలాగా ఏమైనా సంచులు మోసినోడా..?
- లోకేశ్ నీలాగా ఏమైనా చదువు రానోడా..?
- సీఎం రేవంత్‌ను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్

**ఖమ్మం -ప్రజా స్వేచ్ఛ**

ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను కలవలేదు.. కానీ కలిస్తే తప్పేంటి..? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నీకేం నొచ్చిందని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.నేను అర్ధరాత్రి పోయి లోకేశ్‌ను కలిసానట. మేం ఏం జేసిన బాజాప్తా చేస్తాం. బేజాప్తా చేయాల్సిన కర్మ మాకు లేదు. అయినా నాకు తెల్వక అడుగుతా.. లోకేశ్ నీలాగా ఏమైనా అంతర్ రాష్ట్ర దొంగనా..? లోకేశ్ నీలాగా ఏమైనా సంచులు మోసినోడా..? లోకేశ్ నీలాగా ఏమైనా చదువు రానోడా..?-మిగతా 3 లో



## పదేళ్లుగా మా బావను

# వెంటాడుతున్నారు

- రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,**

:గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని -మిగతా 3 లో




## జలవివాదాలపై విషం

# చిమ్ముతున్న బీఆర్ఎస్

- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కేసీఆర్
- విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి

**జనగామ, -ప్రజా స్వేచ్ఛ**

జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. -మిగతా 3 లో



## హైదరాబాద్‌లో

## పలు ప్రాంతాల్లో భారీ వర్షం

### లోతట్టు ప్రాంతాలు జలమయం

**హైదరాబాద్,**

నగరంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నగరం మొత్తం మేఘావృత్తం అయింది. కాసేపటికే భారీ వాన కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. ఫలితంగా రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు చోట్ల -మిగతా 3 లో

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్



- ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన

**రాయ్‌పూర్, -ప్రజా స్వేచ్ఛ**

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు- చేసుకుంది. -మిగతా 3 లో



## నిమిష ప్రియ కేసులో

# యెమెన్‌కు వెళతాం

- అనుమతి ఇవ్వాలని సుప్రీంకు మొర
- కేంద్రం వద్దకే వెళ్లాలని సుప్రీం సూచన

**న్యూఢిల్లీ**

యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇది అత్యంత సున్నితమైన వ్యవహారమని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. తమవంతుగా ఉరిశిక్షను తప్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తాము యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరపున బృందం సుప్రీంకోర్టును కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది. నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి చర్యలు కొనసాగుతున్నాయని కేంద్రం తరపున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ప్రభుత్వం కోరుకుంటు-న్నట్లు- తెలిపారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తం చేసింది. నిమిష ప్రియ -మిగతా 3 లో

## భూముల కుంభకోణంలో

## లాలూకు చుక్కెదురు

- విచారణ నిలిపివేయాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ,**

భూములకు ఉద్యోగాల కుంభకోణం లో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కు చుక్కెదురైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం -మిగతా 3 లో

## హైడ్రా చర్యలతో

# అనేక చెరువులకు రక్షణ



- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ**

హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని,చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన -మిగతా 3 లో

## గోల్డెన్ టెంపుల్ పేల్చివేస్తామని బెదిరింపు మెయిల్స్..

### సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అరెస్టు



**అమృత్‌సర్ -ప్రజా స్వేచ్ఛ**
పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న స్వర్ణ దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపులకు చెందిన కేసులో పోలీసులు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేశారు. బెదిరింపు ఈమెయిల్స్ చేసిన అనుమానితుడిని శుభం దూబేగా గుర్తించారు. అతని స్వస్థలం ఫరిదాబాద్. పోలీసు కమీషనర్ గురుప్రీత్ సింగ్ బుల్లార్ దీనిపై ప్రకటన చేశారు. పాక్షికంగా సక్సెస్ సాధించినట్లు ఆయన చెప్పారు. ప్రశ్నించే నిమిత్తం అతన్ని కస్టడీలోకి తీసుకున్నట్లు కమీషన్ వెల్లడించారు.దూబేకు చెందిన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. జూలై 14వ తేదీ నుంచి శిరోమని గురుద్వారా ప్రబంధక్ కమిటీకి ఆరు సార్లు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. గోల్డెన్ టెంపుల్‌ను పేల్చివేస్తామని బెదిరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కేసు విచారణ కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా భాగస్వామ్యమైనట్లు బుల్లార్ తెలిపారు. కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుమానితుడికి లింకు ఉన్నట్లు తెలుస్తోంది.

## ఆ డీల్ తర్వాత తగ్గనున్న స్కాచ్ విస్కీ ధరలు..



**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**
విదేశాల నుంచి వచ్చే స్కాచ్ విస్కీ ధరలు తగ్గనున్నాయి. త్వరలో భారత్, బ్రిటన్ మధ్య ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్(ఎఫ్‌టీఏ) జరగనున్నది. ఆ ఒప్పందం తర్వాత విస్కీ ధరలు తగ్గే ఛాన్సు ఉన్నది. స్కాచ్ విస్కీపై ఉన్న సుంకాన్ని తగ్గించనున్నారు. తక్షణమే 150 శాతం నుంచి 75 శాతానికి సుంకాన్ని తగ్గించనున్నారు. ఆ తర్వాత రాబోయే పదేళ్లలో ఆ సుంకం మరో 40 శాతం తగ్గుతుందని తెలుస్తోంది. ఈనెలలో లండన్‌లో జరగనున్న భేటీలో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ జరనున్నది. ట్రేడ్ ఒప్పందం విప్లవాత్మక మార్పు తెస్తుందని స్కాచ్ విస్కీ అసోసియేషన్ పేర్కొన్నది. దీని ద్వారా రానున్న అయిదేళ్లలో 11 వేల కోట్ల వ్యాపారం జరిగే ఛాన్సు ఉన్నది. బ్రిటన్, భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. స్కాచ్ విస్కీ ఎగుమతుల్లో అతిపెద్ద మార్కెట్‌గా మారనున్నట్లు స్కాచ్ విస్కీ అసోసియేషన్ సీఈవో మార్క్ కెంట్ తెలిపారు.

## సైన్యం అమ్ములపొదిలోకి 'షేర్ ' తుపాకీలు




**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**
భారత ఆయుధ సంపత్తిలోకి అత్యాధునిక 'షేర్' తుపాకీలు సమకూరనున్నాయి. లాష్నికోవ్ సిరీస్‌లో అత్యాధునికమైన ఎకె-203 రైఫిళ్లనే తయారీ సంస్థ 'షేర్' పేరుతో అందజేస్తోంది. నిమిషానికి 700 రౌండ్లు ఫైర్ చేయగల సామర్థ్యం ఈ రైఫిళ్లకుంటుంది. అలాగే 800 మీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలుగుతుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేథిలో భారత్-రష్యా భాగస్వామ్యంతో ఏర్పాటైన ఇండో-రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఆర్‌ఆర్‌పిఎల్) సంస్థ వీటిని తయారుచేస్తోంది. వాస్తవానికి రూ.5,200 కోట్ల కాంట్రాక్టులో భాగంగా 2032 అక్టోబరు నాటికి 6,01,427 ఎకె-203 రైఫిళ్లను అందజేయాల్సి ఉంది. కానీ, అనుకున్న సమయానికి కంటే ముందుగానే వీటిని అందజేస్తున్నామని ఐఆర్‌ఆర్‌పిఎల్ సిఇఒ-మేనేజింగ్ డైరెక్టర్ మేజర్ జనరల్ ఎస్‌కె శర్మ వెల్లడించారు. 'ఇప్పటికే దాదాపు 48 వేల రైఫిళ్లను ఇచ్చేశాం. రెండు నుంచి మూడు వారాల్లోగా మరో 7 వేల రైఫిళ్లు అందజేస్తాం. డిసెంబరు నాటికి 15 వేల రైఫిళ్లు అదనంగా ఇస్తాం" అని ఆయన వెల్లడించారు. ఏకే-47, ఏకే-57తో పోల్చుకుంటే ఈ 'షేర్' తుపాకీలు అత్యాధునికమైనవి. కొన్ని దశాబ్దాలుగా సాయుధ దళాలు ప్రముఖంగా వినియోగించే ఇన్సాస్ రైఫిళ్ల స్థానంలో ఆర్మీ వీటి వినియోగం పెంచనుంది. ఇన్సాస్ రైఫిల్ కాలిబర్ 5.62 ఎంఎం కాగా.. 7.62 ఎంఎం కాలిబర్‌తో వీటిని రూపకల్పన చేశారు.

# కర్నాటక సీఎం సిద్ధరామయ్య కీలక నిర్ణయం

## అభివృద్ధి కింద ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్



**బెంగళూరు,-ప్రజా స్వేచ్ఛ**
కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. దీంతో ఎమ్మెల్యేలంతా ఆనందంగా ఉన్నారు. నియోజకవర్గంలో తము కోరుకున్న విధంగా పనులు చేసుకోవచ్చని భావిస్తున్నారు. అయితే పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీ-వల ఎమ్మెల్యేలు మొరపెట్టు-కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటు-పడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ- సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ- సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది.

# అఫ్ఘనిస్తాన్‌లో కాదు పీఓకేలో తలదాచుకున్న మసూద్ అజార్..

### ఈ రుజువు సరిపోదా..?




**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**
నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ లో తలదాచుకున్నాడు. పీఓకేలోని గిల్జిత్ బల్టిస్థాన్ అనే ప్రాంతంలో అతడి కదలికల్ని భారత నిఘా వర్గాలు గుర్తించాయి. తన స్థావరమైన బహవల్‌పురాకు దాదాపు 1,000 కిలోమీటర్ల దూరంలో అతడు ఉన్నట్టు ఇంటెలిజెన్స్ టీమ్ తెలిపింది.భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'లో10 మంది కుటుంబ సభ్యులను కోల్పోయిన మసూద్ కొద్దిలో బతికిపోయాడు. సురక్షిత స్థావరానికి వెళ్లి ప్రాణాలు కాపాడుకున్న అతడు ఈమధ్యే స్కర్దులోని సద్పర రోడ్డు పరిసరాల్లో కనిపించాడు. అతడు ఆశ్రయం పొందుతున్న చోట రెండు మసీదులు, వాటి అనుబంధ మదర్సాలతో పాటు పలు ప్రైవేట్, ప్రభుత్వ అతిథి గృహాలు ఉన్నాయని సమాచారం. నిఘా వర్గాలు తెలిపిన వివరాలతో.. పాకిస్థాన్ ఉగ్రవాదులకు అండగా ఉంటుందనడానికి మరోసారి నిరూపితం అయిందని భారత సైన్యం అంటోంది.భారత దేశం జాబితాలోని మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులలో మసూద్ ఒకడు. నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్‌ను స్థాపించిన మసూద్ 2016లో పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడితో పాటు 2019లో పుల్వామా దాడికి సూత్రధారి. అతడిని అంతమొందించాలని భారత సైన్యం బాలాకోట్ ఎయిర్ స్ట్రయిక్ చేసింది. కానీ, తప్పించుకొని సురక్షితమైన ప్రాంతానికి వెళ్లాడు మసూద్. ఈమధ్యే పహల్గాం ఉగ్రదాడికి ప్రతిచర్యగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో మసూద్ కుటుంబం భూస్థాపితమైంది.జైషే మహ్మద్ ఉగ్ర సంస్థకు ప్రధాన కేంద్రమైన జమియా సుభాన్ అల్లా ప్రాంతంపై భారత సైన్యం జరిపిన మెరుపు దాడుల్లో అతడి సోదరుడు సహా పది మంది సన్నిహితులు హతమయ్యారు. అయితే.. మసూద్‌తో తమకు ఏ సంబంధం లేని పాక్ నేతలు ప్రగల్భాలు పలికారు. మసూద్ అఫ్ఘనిస్థాన్‌కు పారిపోయి ఉంటాడని ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో అన్నాడు. ఒకవేళ భారత నిఘా వర్గాలు అతడిని పీఓకేలో గుర్తించినట్టు తమ దృష్టికి వస్తే.. సంతోషంగా అరెస్ట్ చేస్తామని భుట్టో తెలిపాడు.

# ఉచిత విద్యుత్, కోటి ఉద్యోగాలు కల్పిస్తానన్న నితిష్ కుమార్



**మోతిహరి (బీహార్) -ప్రజా స్వేచ్ఛ**
ప్రధాని నరేంద్ర మోడీ బీహార్‌లోని మోతిహరిలో నాలుగు కొత్త అమృత్ భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. దీనితోపాటుగా 7,200 కోట్లకు పైగా పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆ రాష్ట్ర ప్రజలకు కొన్ని కీలక హామీలను ప్రకటించారు. ఈసారి ఎన్నికల్లో గెలిచి.. అధికారంలోకి వస్తే.. ఉచిత విద్యుత్ ఇస్తామని.. వచ్చే ఐదేళ్లలో యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తామని నితీష్ హామీ ఇచ్చారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే 430 కొత్త పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం 50 వేల కోట్లు ఆమోదించిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాగా, సభలో నితీష్ కుమార్ మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ లేదు. పాట్నాలో కూడా కేవలం ఎనిమిది గంటలు మాత్రమే విద్యుత్ ఉండేది. వినియోగదారులు తమ విద్యుత్ బిల్లుల కోసం ఎక్కువ మొత్తంలో డబ్బు చెల్లించేవారు. అందుకే వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని.. మేము ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాము. ఈ విషయంపై ఈరోజే కేబినెట్ సమావేశం నిర్వహించి ఓ నిర్ణయం తీసుకుంటాము' అని ఆయన అన్నారు. ఇక ఇప్పటికే 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను యువతకు ఇచ్చాము. యువతకు ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నాము. రాబోయే ఐదు సంవత్సరాలలో కోటి మంది యువతకు ఉద్యోగాలు కల్పించాలని మేము నిర్ణయించుకుంటాము అని ఆయన అన్నారు.

## బెంగుళూరులో 40 ప్రైవేటు స్కూళ్లకు బాంబు బెదిరింపులు

**బెంగుళూరు-ప్రజా స్వేచ్ఛ**
ఢిల్లీ తరహాలోనే బెంగుళూరులోని స్కూళ్ల కు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. సిటీలోని సుమారు 40 ప్రైవేటు స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు పోలీసులు వెల్లడించాయి. ఆర్ఆర్ నగర్‌తో పాటు కేన్‌గిరిలో ఉన్న స్కూళ్లకు కూడా బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. బెదిరింపు మెయిల్స్ రావడంతో విద్యార్థులు, పేరెంట్స్ ఆందోళనకు గురయ్యారు. పోలీసులు తక్షనమే స్కూళ్ల వద్ద తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. ఢిల్లీలో కూడా 20 స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు.



# నేను లోకేశ్‌ను కలవలేదు.. కానీ కలిస్తే తప్పేంటి..?

(మొదటి తరువాయి)

కలవలేదు కానీ కలిస్తే తప్పేంది..? అని రేవంత్‌ను కేటీఆర్ ప్రశ్నించారు.పక్క రాష్ట్ర మంత్రి, యువకుడు. నాతో డెఫినెట్‌గా సత్సంబంధాలు ఉన్నాయి. మేం ఇద్దరం కూడా ఫ్రెండ్లీగా ఉంటాం. కలవలేదు కానీ కలిస్తే తప్పేంది..? అయినా ఆయన మీ పెద్ద బాస్ చంద్రబాబు కొడుకే కదా..? నేనోదో గూండాను.. దావూద్ ఇబ్రహీమ్‌ను చీకట్లో కలిసినట్లు ఆ డైలాగులు ఏందిరా హౌలా..? నేను అడిగింది ఏంది..? నేను చెప్పింది ఏంది ? నేను ఏమైనా నీలాగా దొంగను కలిశానా..? నీలాగా నేను లోఫర్ రాజకీయాలు చేస్తున్నానా ఢిల్లీలో. చీకట్లో పోయి అమిత్ షా కాళ్లు పట్టుకుని, మోదీగారి పాదాలకు ప్రణమిల్లి చిల్లర రాజకీయం చేస్తున్నానా..? పక్క రాష్ట్రం మంత్రి యువకుడు నాకు తమ్ముడి లాంటోడు కలిస్తే కలుస్తా.. కానీ కలవలేదు. దానికేదో ఆయన గొప్ప విషయం కనిపెట్టినట్టు. పాలన గురించి తెలుసుకోవాలంటే మమ్మల్నే బీఆర్ఎసోళ్లను కలుస్తారు. దోపిడీ గురించి తెలుసుకోవాలంటే నిన్ను కలుస్తారు. ఆయన నన్ను కలిస్తే నీకేం నొచ్చింది. నీకేం బాధ అయితుంది. ఈ చిల్లర మాటలతోని ఎన్నిరోజులు టైం పాస్ చేస్తవ్. ఎన్ని రోజులు ప్రజలను ఆగం చేసే ప్రయత్నం చేస్తవ్ అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.

# పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

(మొదటి తరువాయి)

శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ- ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు- సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు- నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

# జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

(మొదటి తరువాయి)

నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ- పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు- అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టు-కోవడమే పనిగా పెట్టు-కున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీ-సీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన-ల్ల÷టెందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటు-ంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు- చెయ్ నేను ఏడ్చినట్టు- చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

మావోయిస్టులు ఉన్నారనే ఇం-టె-లిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పులు జరిపారు. దీంతో ఇరు వర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఎకె-47, ఎస్-ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలు ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు- పోలీసు అధికారులు వెల్లడించారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పందించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# రాసిపెట్టుకో మరో పదేళ్లు మాదే అధికారం

(మొదటి తరువాయి)

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు-ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

(మొదటి తరువాయి)

పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..దూకుడుగా

వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు.

# నిమిష ప్రియ కేసులో యెమెన్‌కు వెళతాం

(మొదటి తరువాయి)


కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరపున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది. యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలు చేయాల్సిఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీకి తాము ఎన్నటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. మరణించిన వ్యక్తి సోదరుడు ఈ విషయంలో శిక్ష అమలు కావాలని గట్టిగా కోరుకుంటున్నాడు. బ్లడ్‌మనీని అంగీకరించబోమని ఖరాఖండిగా చెప్పాడు. దీంతో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోన్న ఉత్కంఠ నెలకొంది.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

(మొదటి తరువాయి)

ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. యూసుఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. కాగా, జిహెచ్ఎంసి పరిధిలో రాత్రి వరకూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హై-టె-క్ సిటీ-, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు- వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# భూముల కుంభకోణంలో లాలూకు చుక్కెదురు



(మొదటి తరువాయి)

నాడు కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగ నుంది. ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్‌పూర్‌లో గ్రూప్-డి నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మంత్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్యర్థులు లాలూ కుటు-ంబసభ్యులు, సన్నిహితులకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీల ఆరోపణగా ఉంది. ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థానం ఇందుకు నిరాకరించింది. విచారణను త్వరతగతిన పూర్తి చేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టును న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్.కోటీ-శ్వర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టు ముందు జరుగుతున్న విచారణలో జోక్యం చేసుకోలేమని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి విచారణ కోర్టుకు లాలూ ప్రసాద్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీనికి ముందు, ఈ కేసులో ప్రత్యేక కోర్టు ముందున్న విచారణపై స్టే ఇచ్చేందుకు మే 29న ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేసింది.

## సంపాదకీయం

# భేతాళ కథల్లా బిఆర్ఎస్ అవినీతి!

కాళేశ్వరంపై కట్టుకథలు...ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు...కారు రేసింగ్‌పై దబాయింపులు..అప్పులపై కాలర్ ఎగవేతలు...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్ధతిలో బిఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి.

పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి...రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంట్‌ఓ అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు..మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే...విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొందరగా ఉన్నారు. అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈజడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ధి తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా


కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు.

ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ధి చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది.ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గింఉకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి.

# పదేళ్లూ నేనే సీఎం.!

- -మా మంచి పనులు చెబుతుంటే కుమిలి కుమిలి ఏడవాలి.. ఆయనను అసెంబ్లీకి పిలుస్తున్నది అందుకే
- -కేసీఆర్ బావిలో దూకినా, పెట్రోల్ పోసుకుని అంటించుకున్నా తెలంగాణలో అభివృద్ధి ఆగే ప్రసక్తే లేదు
- -రాబోయే రెండున్నరేళ్లలో మరో 41 వేల కొలువుల భర్తీ
- -వర్గీకరణతో ఉపకులాల బిడ్డలకు మెడిసిన్, ఇంజనీరింగ్ సీట్లు
- -పాలమూరు ప్రాజెక్టులకు డిసెంబరు 9లోపు నిధుల మంజూరు
- -కొల్లాపూర్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- -రాయలసీమ ఎత్తిపోతలను రద్దు చేయాలని బాబుకు వినతి
- -విజ్ఞప్తులు చేస్తామని, వినకుంటే పోరాటమేనని హెచ్చరిక








తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

మహబూబ్‌నగర్/-ప్రజా స్వేచ్ఛ

పాలమూరు బిడ్డనైన తాను పదేండ్ల వరకు సీఎంగా ఉండడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. "కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. ప్రతిపక్షంలో కూర్చోవాలి. మేం చేసే మంచి పనుల గురించి చెబుతుంటే నువ్వు కుమిలి కుమిలి ఏడవాలి. అందుకే ఆయన్ను అసెంబ్లీకి పిలుస్తున్నాం" అని చెప్పారు. కేసీఆర్ కడుపులో మంట పెట్టుకొని కళ్లల్లో నీళ్లు కారుస్తున్నాడని, కడుపులో విషం ఉంటే ఆరోగ్య సమస్యలు వచ్చి ఆస్పత్రిపాలు కావాల్సి వస్తుందని విమర్శించారు. కడుపులో విషం ఉంటే కోసి తీసివేస్తారని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని జటప్రోలులో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శుక్రవారం సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,52,635 మంది మహిళలకు రూ.344 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. అనంతరం జరిగిన 'ప్రజా పాలన – ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కేసీఆర్ శాపగ్రస్తుడని, బావిలో దుంకినా.. పెట్రోల్ పోసుకొని అంటించుకున్నా తెలంగాణ అభివృద్ధిని ఆపలేరన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం నిరుద్యోగ యువకులు ప్రాణ త్యాగాలు చేశారని, రెండు లక్షల కొలువులు ఖాళీ ఉంటే కేసీఆర్ తన ఇంటినిండా కొలువులు ఇచ్చుకున్నాడే తప్ప నిరుద్యోగులను పట్టించుకోలేదని విమర్శించారు.ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని, వచ్చే రెండున్నర ఏళ్లలో 41 వేల కొలువులు భర్తీ చేసి లక్ష ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. "నల్లమల బిడ్డ సీఎం అయినందుకు దుఃఖం వస్తుందా!? 40 ఏళ్ల నుంచి కొట్లాడుతున్న మాదిగ ఉప కులాలకు వర్గీకరణ చేసినందుకు దుఃఖం వస్తోందా!? వర్గీకరణతో ఆ ఉప కులాల బిడ్డలు చాలా మందికి మెడిసిన్‌లో, ఇంజనీరింగ్‌లో సీట్లు వచ్చాయి. వారి కళ్లలో సంతోషం చూశాను. గత ప్రభుత్వంలో ముదిరాజులు చేపలు పట్టుకోవాలి.. మాదిగలు చెప్పులు కుట్టుకోవాలి.. గొల్ల కురుమలు గొర్లు కాయాలనే విధంగా పథకాలు అమలు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాల పిల్లలను చదివించాలని.. కలెక్టర్లను చేయాలని.. వారిని డాక్టర్లు, ఇంజనీర్లను చేయడం కోసం పని చేస్తుంది. ఇది మా ప్రభుత్వ విధానం" అని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నీరు లేక పాలమూరు ఎడారిగా మారిందని, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ కూడా ఉమ్మడి పాలకుల కంటే ఎక్కువ ద్రోహం చేశారని మండిపడ్డారు. రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని, కానీ, లక్ష కోట్లు ఖర్చు చేసి కూలేశ్వరం కట్టారని విమర్శించారు. పాలమూరు ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులకు ఎన్ని వందల కోట్లు అవసరమైనా డిసెంబర్ 9లోపు మంజూరు చేసి.. రెండున్నరేళ్లలోపు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. తాము ఒకే విడతలో 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, కేసీఆర్ తన రెండు హయాముల్లో కలిపి16 వేల కోట్లను కూడా నాలుగు విడతల్లో చేశారని, అవి వడ్డీకి కూడా సరిపోలేదని ఎద్దేవా చేశారు.

# మలేసియాలో అమెరికా రాయబారిగా ఇస్లాం వ్యతిరేకి

## ట్రంప్ చర్యపై నిరసనల వెల్లువ




కౌలాలంపూర్--ప్రజా స్వేచ్ఛ

ముస్లిం మెజారిటీ దేశమైన మలేసియాకు అమెరికా రాయబారిగా నిక్ ఆడమ్స్‌ను అధ్యక్షుడు ట్రంప్ నామినేట్ చేశారు. దీంతో ఇస్లామ్‌ను తీవ్రంగా విమర్శించే ఆడమ్స్ నియామకంపై నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకారులు కౌలాలంపూర్‌లోని యుఎస్ ఎంబసీ వెలుపల నిరసన తెలియచేశారు. రాజకీయ వ్యాఖ్యాత, ఇజ్రాయిల్ అనుకూల కన్జర్వేటివ్ రచయిత అయిన ఆడమ్స్ ప్రతిపాదిత నియామకం గురించి గత వారం ట్రంప్ ప్రకటించారు. కాగా అంతర్జాతీయ నిబంధనల కింద ఆడమ్స్ నియామకాన్ని తిరస్కరించాల్సిందిగా ఆందోళనకారులు మలేసియా ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఇప్పుడే దీనిపై నిర్ణయించడం తొందరపాటు అవుతుందని కానీ తమ ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇచ్చి దీన్ని పరిశీలిస్తుందని మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం విలేకర్లకు శుక్రవారం చెప్పారు. గాజాలో ఇజ్రాయిల్ చర్యలను సమర్ధిస్తూ ఆడమ్స్ పెట్టే పోస్టులు మలేసియాలోని ముస్లింలను తీవ్రంగా ఆగ్రహానికి గురి చేస్తున్నాయి. ఇరు దేశాల మధ్య వారధిగా వుండడం రాయబారి కర్తవ్యం, కానీ వున్న వారధిని నాశనం చేసే వ్యక్తి రాయబారిగా తమకు వద్దని అన్వర్ పార్టీ సభ్యుడైన మహ్మద్ కసిం వ్యాఖ్యానించారు.

# అందరినీ కలుపుకుని ముందుకెళ్లడమే విప్లవ లక్ష్యం !

## -క్యూబా అధ్యక్షులు మిగ్వెల్ డియాజ్ కానెల్

హవానా
-ప్రజా స్వేచ్ఛ



క్యూబా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, వివిధ రకాలైన ఆర్థిక ఆంక్షలు, సవాళ్ళే కాకుండా కొత్తగా సామాజికపరమైన సవాళ్లు కూడా తలెత్తుతున్నాయని క్యూబా అధ్యక్షుడు మిగ్వెల్ డియాజ్ కానెల్ ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో దుర్బలంగా వుండే నిర్దిష్ట గ్రూపుల్లో ఇటువంటి అంశాలు తీవ్ర పరిణామాలను సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా వారి ప్రవర్తన, వ్యవహార శైలి సమాజానికి ఆందోళనకరంగా మారుతోందని అన్నారు. క్యూబన్ సమాజంలో ముఖ్యంగా కుటుంబాల్లో విలువల క్షీణతగా ఆయన ఈ మార్పును అభివర్ణించారు. అయితే విప్లవం ఎవరినీ వెనుకబడేలా చేయదని, అందరినీ కలుపుకుని ముందుకు తీసుకెళ్లడానికే చూస్తుందని ఆయన ధృఢంగా చెప్పారు. నేషనల్ అసెంబ్లీ ఐదవ సాధారణ సమావేశం ప్రారంభం సందర్భంగా యువత, పిల్లలు, మహిళల సమాన హక్కులకు సంబంధించిన కమిషన్‌లో మిగ్వేల్ ప్రసంగించారు. ప్రజలు, వారి సంక్షేమం అనేది ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని వ్యాఖ్యానించారు. సమాజంలోని వక్రీకరణల దిద్దుబాటుకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమ లక్ష్యాలపై నివేదికను అందచేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. అలాగే ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి కూడా చర్చించనున్నట్లు తెలిపారు. పరిస్థితులు ఎలా వున్నా వాటితో నిమిత్తం లేకుండా ప్రజల సంక్షేమానికి కట్టుబడి వుండడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.



# శ్రావణమాసం తొలి బోనాల జాతర

**నల్గొండ జిల్లా, ప్రజా స్వేచ్ఛ**
శుక్రవారం రోజున ధర్వేశిపురం శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ప్రక్కన సదాశివ ఫంక్షన్ హాల్ యందు ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నడికుడ జయంత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మల్కాజిగిరి దయానంద్ గార్ల ఆదేశానుసారం ఈ సమావేశం సభాధ్యక్షులు,రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము గారు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశము గారు,రాష్ట్ర కార్యదర్శి రాధారపు బిక్షపతి గారు,జిల్లా కార్యవర్గం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర వెంకటేశ్వర్లు గారు,కోశాధికారి చిట్టిమల్ల దశరథ గారు,అసోసియేట్ అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్ గారు,జిల్లా సలహాదారులు నిమ్మనకోటి లింగయ్య గారు,ఉపాధ్యక్షులు నిదానంపల్లి వెంకటస్వామి గారు,కంభంపాటి సతీష్ గారు,సహాయ కార్యదర్శి గంగాధర రామ్మూర్తి గారు,ప్రచార కార్యదర్శి కంచర్ల రాము గారు,వృత్తిదారుల విభాగం అధ్యక్షులు ఆమంచి శరత్ గార్ల ఆధ్వర్యంలో శ్రావణమాసము నల్లగొండ జిల్లా తొలి బోనాల జాతర సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. తేదీ 27-07-2025 ఆదివారం రోజున సమయం ఉదయం 11:00 గంటలకు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయము యందు జరగబోయే శ్రావణమాసము తొలి బోనాల జాతరకు సంబంధించి కన్వీనర్ గా శ్రీమతి ఏడుకొండల సత్యవతి-వెంకటేశం గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కో కన్వీనర్లుగా శ్రీ రాధా బిక్షపతి,గంగాధర వెంకటేశ్వర్లు గార్లని మరియు కొంతమంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో దొమ్మాటి అంజయ్య, ఎలిజాల వెంకన్న ఆమంచి వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,బక్కయ్య,భాస్కర్,నిమ్మనకోటి శ్యాం కుమార్,సైదులు, శివకుమార్,వెంకన్న, బొడ్డుపల్లి,శ్రీనివాస్,సైదులు,సిలువేరు సైదులు, నీలకంఠం బిక్షం,యాదయ్య, శంకరయ్య,డాక్టర్ శేఖర్,తాడూరి చంద్రం,వాడాల శంకర్, సిలివేరు సత్తయ్య,శ్రీకాంత్, ఎర్ర సైదులు,బండారు సత్యనారాయణ,మాసంపల్లి సైదులు, శాతరాజుపల్లి శ్రీనివాస్,బండారు అంజయ్య, చిట్టిమల్ల శ్రీనివాస్, స్వరాజ్యం, లక్ష్మయ్య, చిగుళ్ల సురేష్, కంభంపాటి మారయ్య, నాగరాజు మరియు అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. నల్లగొండ జిల్లా శ్రావణమాసం తొలి బోనాల జాతర మొట్టమొదటి సారిగా జరుపుటకు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మరియు కులస్తులు సహకరించినందుకు అందరికీ పేరు పేరునా ఏడుకొండల వెంకటేశము గారు ధన్యవాదాలు తెలియపరిచినారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# ఆలూర్ ల మండల స్థాయి సమీక్ష సమావేశం



**ఆర్మూర్ ,ప్రజా స్వేచ్ఛ..**
ఆలూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజు మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి మరియు ఎంపీడీవో గంగాధర్ అధ్యక్షతన మండల స్థాయి శాఖల సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో వనమోత్సవం నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, లాండ్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్), సీజనల్ వ్యాధుల నివారణ తదితర అంశాలపై సమగ్ర చర్చ నిర్వహిచారు.ప్రత్యేక అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ, వనమోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేయాలని, ప్రతి శాఖ సమన్వయంతో ముందుకెళ్లాలని అధికారులను ఆదేశించారు.ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని, వానాకాలాన్ని సద్వినియోగం చేసుకొని వృక్షార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిపై అధికారులు నివేదిక సమర్పించగా, పని వేగాన్ని మరింత పెంచాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ఆరోగ్య శాఖ మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గ్రామంలో ముందస్తు చర్యలు చేపట్టాలని హితవు పలికారు.ఈ సమావేశంలో ఎంపీఓ, ఆర్డబ్ల్యూఎస్ మరియు ఇరిగేషన్ శాఖల ఏఈలు, హెల్త్ సూపర్వైజర్లు, ఐసిడీఎస్ సూపర్వైజర్లు, ఏపీఎం, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (CC లు), ఎగ్గీఎస్ ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో బీఆర్ఎస్‌కు కుదుపు

**మున్సిపల్ చైర్మన్ పుష్పలత, ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక**
**సీఎం రేవంత్, ఎమ్మెల్యే అనిరుధ్ సమక్షంలో పార్టీ కండువా కప్పించిన నేతలు**



**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**
జడ్చర్ల మున్సిపాలిటీలో రాజకీయ పరినామాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్‌కు గట్టి షాక్ తగిలింది. మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, బీజేపీ కౌన్సిలర్ లలితా నాగరాజు, బీఆర్ఎస్ కౌన్సిలర్ గుండు ఉమాదేవి గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అల్లోళ్ల అనిరుధ్ రెడ్డి సమక్షంలో వీరికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ జడ్చర్ల అభివృద్ధి కోసం అనిరుధ్ రెడ్డి, తీసుకొచ్చిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులు చూసి నేను ముచ్చటపడ్డాను. ప్రజలకు సహాయకరమైన పాలన అందించాలన్న నా తలంపుతో కాంగ్రెస్‌లో చేరాను. సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వం తెలంగాణను కొత్త దిశగా తీసుకెళ్తోంది," అని పేర్కొన్నారు.చేరికతో కాంగ్రెస్ బలోపేతంఈ తాజా చేరికలతో జడ్చర్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరనుంది. స్థానిక రాజకీయాల్లో ఇది కీలక మలుపుగా విశ్లేషకులు భావిస్తున్నారు. మున్సిపల్ పాలకవర్గంలో పార్టీ బలాన్ని పెంచుకునే దిశగా కాంగ్రెస్ మెరుగైన స్థితిలోకి వస్తోంది.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్,

**యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నేత, గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సిఫారసుతోమంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ పథకం అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని వైద్యం చేసుకున్న ప్రతి దరఖాస్తుదారునికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నారని అన్నారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల కాలంలో 1)మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 2) గ్యాస్ సబ్సిడీ 3) 200 యూనిట్ల ఉచిత కరెంటు 4) ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ,5) రైతు భరోసా6) యువతకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు7)



హాస్టల్లో విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలపెంపు 8) తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ 9) ఇందిరమ్మ ఇళ్ల మంజూరు10) అర్హులందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ 11) ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీ తీర్మానం 12) బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు ఆర్డినెన్స్ ఇలా గొప్ప అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అన్నారు , త్వరలోరానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ప్రియతమ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు,

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బోయ దేవేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్, బోయినపల్లి అరుణ్ కుమార్, నాయకులు మాజీ ఎంపిటిసి బద్దం కొండల్ రెడ్డి, మాధగొని శేఖర్ గౌడ్, బోయ అంబేద్కర్, వీరమల్ల సత్తయ్య గౌడ్, ఊదరీ శ్రీనివాస్, కడగంచి జనార్ధన్, పల్లె వెంకటేష్ గౌడ్, నందగిరి పరమేష్ గౌడ్, బోయ యాదయ్య,, గూడూరు బాలవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు మంజూరైన లబ్ధిదారులు
1) నందగిరి జ్యోతి (60 వేలు) రెడ్డి బావి,
2) ఆనగంటి అనిత (37వేలు) పంతంగి,
3) గుత కాంతారెడ్డి (20వేలు) జై కేసారం,
4) గూడూరు యాదిరెడ్డి (60 వేలు) పెద్ద కొండూరు,
5) ముప్పిడి సత్తయ్య (16,500) పెద్ద కొండూరు,

# వరద కాలువ నీరు వదిలి వరి నారుమడులను రక్షించాలి

**రైతు సంఘం మండల కార్యదర్శి దేవి రెడ్డి మల్లారెడ్డి**

**మాడుగులపల్లి/ ప్రజా స్వేచ్ఛ**
వరద కాలువ నీటిని వెంటనే వదిలిపెట్టి నారుమడులను రక్షించాలని మాడుగులపల్లి మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ యొక్క నిరసన కార్యక్రమానికి రైతు సంఘం మండల కార్యదర్శి దేవి రెడ్డి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ సాగర్ లో 500 అడుగులు నీరు రావడంతో వరద కాలువ ద్వారా మోటర్ల సహాయంతో విడుదల చేసి వరద కాలువ కింద ఇప్పటికే సాగు చేసుకుని ఉన్న నారుమడులను ఎండిపోయే దశలో ఉన్నవి కాబట్టి వాటికీ నీరు విడుదల చేసి నారుమడులను రక్షించాలని డిమాండ్



చేశారు. వరద కాల్వ ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి కాల్వ కింద ఉన్న చివరి ఆయకట్టు వరకు ఉన్నటువంటి చెరువులను మరియు కుంటలను నింపి రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత పది రోజుల క్రితం ఖమ్మం జిల్లాకు సాగునీరు మరియు త్రాగునీరు పేరుతో అక్కడి మంత్రులు పాలేరు చెరువు నింపుకోవడానికి నీటిని తరలించడం జరిగిందని గుర్తు చేశారు. వరద కాలంలో పిచ్చి మొక్కలు కంప చెట్లు తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్, లింగయ్య, రవి, శ్రీరాములు, కొండయ్య, ఎల్లయ్య, సైదిరెడ్డి, జానయ్య, కట్ట వెంకటరెడ్డి, ఊర ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో బిజెపి చీఫ్



**పాపన్నపేట, ప్రజా స్వేచ్ఛ**
రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వన దుర్గ మాత అమ్మవారిని దర్శించుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, శుక్రవారం మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, తో కలసి దుర్గమాత అమ్మవారిని దర్శించుకున్నరు వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి వాన దుర్గా భవాని మాత ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు వారికి ఆలయ ఈవో చంద్రశేఖర్, శాలువాతో ఘనంగా సత్కరించారు అంతకుముందు మొట్టమొదటిసారిగా జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు,ను
జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి, ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన మండల నాయకులు



మక్తల్ ,ప్రజా స్వేచ్ఛ..
నిన్న జరిగిన బి ఆర్ ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారి వ్యాఖ్యలను ఖండిస్తూ ఈరోజు మండల నాయకులు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ అన్నం పెట్టిన పార్టీకి సున్నం పెట్టిన ఏకైక వ్యక్తి చిట్టెం రామ్మోహన్ రెడ్డి అని స్థానిక సంస్థల్లో రాజకీయ లబ్ధి కోసం మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అన్న గారి పై వ్యాఖ్యలను ఖండిస్తూ తనకి తన తండ్రి గారికి రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని విమర్శించడం దుర్మార్గమైన చర్యగా భావిస్తూ అధికారం కోల్పోవడంతో ఈరోజు కార్యకర్తలు గుర్తుకు రావడం జరిగింది పది సంవత్సరాలు ఈ కార్యకర్తలను పట్టించుకోని నాయకుడు అనునిత్యం ప్రజల శ్రేయస్ కోసం పని చేసే మంత్రివర్యులను విమర్శించడం తనకు తగదు ఇకనుంచి మా నాయకుని చూసి నేర్చుకోవాలని పార్టీ మారకుండా కార్యకర్తల కోసం పనిచేస్తూ నేడు ఈ స్థాయికి ఎదగడం అనేది ఒక్క మా మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నకు మాత్రమే సాధ్యం ఇంకోసారి మా మంత్రివర్యులు పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతుంది అని నాయకుల పేర్కొన్నారు. ఈ పత్రిక సమావేశంలో మండల నాయకులు పరమేష్ రహమతుల్లా నల్గొండ శ్రీనివాసులు తులసిరాజు యాదవ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మిక నాయకుని పై దాడి హేయమైన చర్య



జగిత్యాల ,ప్రజా స్వేచ్ఛ
గల్ఫ్ కార్మిక ఉద్యమ నాయకులు ఎన్నారై అడ్వైజర్ మెంబర్ నంగి దేవేందర్ రెడ్డిపై జరిగిన దాడిని టీపీసీసీ సోషల్ మీడియా కో కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అనుచరులు ఈ దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ప్రశ్నించినందుకే గుంపు దాడికి తెగబడటం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని మనోజ్ యాదవ్ మండిపడ్డారు. బాల్కొండ నియోజకవర్గం లో 18 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేసీయా వచ్చిందని ప్రశాంత్ రెడ్డి చెపుతున్నారని ఈ విషయాన్ని నిరూపించాలని దేవేందర్ రెడ్డి ప్రశాంత రెడ్డికి సవాలు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా లబ్ధిదారులను ప్రశ్నించినందుకే దాడి: అయితే, ఈ లబ్ధిదారులను చూపించాలని నంగి దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. వేల్పూర్ చౌరస్తాలో గల్ఫ్ మృతుల కుటుంబాలను చూపించాలని దేవేందర్ రెడ్డి సవాల్ విసిరారని మనోజ్ యాదవ్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రశాంత్ రెడ్డి అనుచరులు గుంపుగా వచ్చి దేవేందర్ రెడ్డిపై దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.ప్రజాస్వామ్యంపై దాడి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు

# ప్రజల భాగస్వామ్యంతో విద్యను అందరికీ అందించాలి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్



బషీర్ బాగ్, ప్రజా స్వేచ్ఛ
ప్రజల భాగస్వామ్యంతో విద్యను అందరికీ అందించాలనే దిశగా చేసే సేవా కార్యక్రమాలు ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తాయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అనా ముత్తూట్ సిఎస్ఆర్ ఫౌండేషన్ సహకారం, సావిత్రి బాయి హాలే సంఘం చొరవతో లయన్ డాక్టర్ బి. విజయ రంగ, మాదవి బెల్లం ఆధ్వర్యంలో, వివిధ ప్రభుత్వ మెడిక ఇంజినీరింగ్ నర్సింగ్ కాలేజీల్లో చదువుతున్న 21 మంది విద్యార్థులకు విద్యా ఫీజు చెక్కులను శుక్రవారం మంత్రి హైదరాబాద్లోని మినిస్టర్ క్వార్టర్స్లోని నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు నిమిత్తం లయన్స్ క్లబ్ ముత్తూట్ ఫౌండేషన్ సహాయ కార్యక్రమాలు చేపట్టడం ఆభినందనీయమన్నారు. విశేష అతిథి ఎంఎల్ సి బొగ్గారాపు దయానంద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యా సమానత్వానికి, సామాజిక-భివృద్ధికి చక్కటి నిదర్శమని కొనియాడారు. చెక్కులు అందుకొన్న వారిలో 10 మంది (ఎంబిబిఎస్), 10 మంది (ఇంజినీరింగ్), ఒకరు నర్సింగ్ విద్యార్థులు ఉన్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

-వడ్డీ లేని రుణాలను అందరికీ అందించాలి.
-మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



మహేశ్వరం, ప్రజా స్వేచ్ఛ
మహిళలు పారిశ్రామిక వేత్తలు గా ఎదిగి సమాజం లో అన్ని రంగాలలో రాణించాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలోని సామా నరసింహారెడ్డి గార్డెన్ లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ మాదిరిగానే మహిళా సంఘాలకు రుణమాఫీ వర్తింప చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలను మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న మాట ఏమైందని ఆమె ప్రశ్నించారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామనే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కానీ ఇది ఎన్నికల వరకే పరిమితం చేయడం సమంజసం కాదని ఆమె హితవు పలికారు. మహిళలకు బ్యాంకు లింకేజీ లేకుండా రుణాలు అందజేయాలని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే నాలుగో నగరం ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాలలో ఒక సెజ్ ను ఏర్పాటు చేసి మహిళలకు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఒక వర్క్ షాప్ ను ఏర్పాటు చేసి మహిళా సంఘాలను ఆదుకోవాలని ఆమె సూచించారు. మహిళలు ప్రభుత్వం ఇచ్చే రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. రైతులకు గతంలో ఎగ్గొట్టిన రైతుబంధును తిరిగి వాళ్ళ అకౌంట్ల లో జమ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహేశ్వరం, కందుకూరు మండలాల్లో 2485 మహిళా సంఘాలు ఉన్నట్లు ఆమె తెలిపారు. గత 2014 నుండి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు ఇవ్వడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అన్ని మహిళా గ్రూపుల మాదిరిగానే సీనియర్ సిటిజన్ మహిళలకు రుణాలను అందజేయాలని ఆమె కోరారు. రైతు రుణమాఫీ మాదిరిగా మహిళా సంఘాలలో ఉన్న మహిళా గ్రూపులకు రుణమాఫీని వర్తింపజేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఆరు నెలలకు ఒకసారి రుణాలను ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఒక్కొక్క మహిళా సంఘానికి ప్రభుత్వం ఒక్క కోటి రూపాయల రుణాలను ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం మహిళలకు ఇచ్చే రుణాలను ఎన్నికల వరకే పరిమితం చేయకుండా ఎల్లవేళలా కొనసాగించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణ నాయక్, డిఆర్ డీ ఏ జిల్లా ప్రాజెక్టు అధికారి యాదయ్య మహేశ్వరం, కందుకూరు మండలాల ఏపీఎం లు సత్యనారాయణ, కవిత మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెర్లపాలెం-గోపాలగిరి ఎంపీటీసీ క్లస్టర్ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

-గ్రామ ప్రజల నుంచి ఘన స్వాగతం -
అభివృద్ధికి కట్టుబాటని హామీ..



తొర్రూరు ,ప్రజా స్వేచ్ఛ...
తొర్రురు మండలం చెర్లపాలెం గ్రామంలో జరిగిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశం ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ని గ్రామస్తులు ఘనంగా స్వాగతించారు. డీజే సప్పులతో, పూల హారాలతో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొనారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.గోపాలగిరి, చెర్లపాలెం గ్రామాలు నా రెండు కండ్లు లాంటివి. నా జీవితానికి, రాజకీయ ప్రస్థానానికి బీజం పడిన ప్రదేశాలు ఇవే. ఐదు తరాలుగా మా హనుమాండ్ల కుటుంబం ఈ ప్రాంతానికి సేవలందిస్తోంది. ఈ సేవా పథం ఇకపై మరింత శక్తిగా కొనసాగుతుంది అని ఉద్వేగభరితంగా వ్యాఖ్యానించారు.నా సొంత గ్రామమైన చెర్లపాలెం, గోపాలగిరి కి రావడం ఎంతో గర్వకారణం. మన గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే నా లక్ష్యం. ఇందుకోసం నా కోడలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో సమష్టిగా పనిచేద్దాం. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడమే మనందరిమీద ఉన్న బాధ్యత అని ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం గ్రామస్థులతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్న ఝాన్సి రాజేందర్ రెడ్డి , స్థానిక సమస్యలపై చర్చిస్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.గ్రామాభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే తన ప్రథమ లక్ష్యమని పేర్కొంటూ, ప్రజల ఆదరణతో ముందుకు సాగుతానని వారు స్పష్టం చేశారు.

# విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ ను ఉద్యోగం నుంచి తొలగించాలి.

-నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్
-డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు యం.శాంతికుమార్,పిడియస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్

మహబూబాబాద్ జిల్లా ,ప్రజా స్వేచ్ఛ..
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో పనిచేస్తున్న టీచర్ గణపతి గర్గో ఆ పాఠశాలలో చదువుతున్న అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోకుండా ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపాల్ అతనికి సహకరిస్తున్నారు వారి పైన కూడా శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాళోత్ శాంతికుమార్,పిడియస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్ లు డిమాండ్ చేశారు. మానుకోట గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉత్తర భారత దేశానికి చెందిన టీచర్లు రెగ్యులర్ ఉద్యోగులుగా పనిచేస్తూ గిరిజన విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అమ్మాయిలపై చేయి వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఈ విషయం బయట తెలిస్తే నీకు ఇంటర్ రెండవ సంవత్సరంలో ప్రవేశం కల్పించమని భయభ్రాంతులకు గురి చేస్తున్నావిద్యార్థినీ సీబీఎస్ఈ సెంట్రల్ సిలబస్ రూల్ ప్రకారం ఇంటర్ ఫస్ట్ ఇయర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్ సెకండియర్ లో ప్రవేశం పొందాలంటే ఇంటర్ ఫస్టియర్ లో కంపల్సరీ పాస్ కావాలని విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ విధానం పాస్ మార్కులు పొందాలంటే ఆ స్కూల్ లో విద్యా బోధన చేసే టీచర్లు తమకు అనుకూలంగా ఉండే విద్యార్థిని,విద్యార్థులకు మాత్రమే పాస్ చేస్తారని తమకు వ్యతిరేకంగా ఉండి టీచర్ల మాట వినని టీచర్లకు సహకరించని విద్యార్థిని విద్యార్థులకు కావాలని ఉద్దేశపూర్వకంగానే ఫెయిల్ చేయడం జరుగుతుందని అన్నారు. ఇదే సంఘటన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నామాలపాడులో జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈఎంఆర్ఎస్ లలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల చులకన వహిస్తూ రెగ్యులర్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా బేదాభిప్రాయాలు సృష్టిస్తు ఉత్తర భారతదేశానికి చెందిన రెగ్యులర్ ఉద్యోగులు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు పొంది తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే కూడు తిని తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ రెగ్యులర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అంటూ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న ఉద్యోగులపై వెంటనే కఠిన పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, ఉద్యోగుల పట్ల దక్షిణ భారతదేశం అనే విధంగా వేదాభిప్రాయాలు సృష్టిస్తున్న వారిపై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏకలవ్య మోడల్ పాఠశాలపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్ హౌస్ మాస్టర్ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేళోత్ సాయికుమార్, గుగులోత్ సూర్య ప్రకాష్, భూక్య శ్రీకాంత్, పిడియస్యు జిల్లా నాయకులు ప్రేమ్, బాలు, నవీన్, అజిత్, సురేష్ పాల్గొన్నారు.

# బిజినెస్

# మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు..

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే.. ఆ తర్వాత స్వల్పంగా తగ్గినప్పటికీ.. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో మళ్లీ ధరలు పెరుగుతున్నాయి.. తాజాగా.. బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. జులై 18 2025 శుక్రవారం ఉదయం 6 గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.99,340 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర పెరిగింది. వెండి ధర రూ.100 తగ్గి రూ.1,13,900 లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.



-హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,340 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.91,060 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,23,900 గా ఉంది.

-విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,23,900 లుగా ఉంది.

-ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,490, 22 క్యారెట్ల ధర రూ.91,140 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,900 లుగా ఉంది.

-ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060 ఉంది. వెండి ధర కిలో రూ.1,13,900 గా ఉంది.

-చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,340 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,23,900 లుగా ఉంది.

-బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,900 లుగా ఉంది.

## హెరిటేజ్ ఫుడ్స్ ఆదాయం రూ. ,137 కోట్లు

**హైదరాబాద్**

హెరిటేజ్ ఫుడ్స్.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.1,136.80 కోట్ల ఆదాయంపై రూ.40.54 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్లు ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలం (రూ.1,032.67 కోట్లు)తో పోల్చితే ఆదాయం 10 శాతం వృద్ధి చెందగా లాభం మాత్రం 31 శాతం (రూ.58.42 కోట్లు) తగ్గింది. ఏప్రిల్- మే నెలల్లో అకాల వర్షాల కారణంగా అన్ని మార్కెట్లలో పెరుగు, బటర్‌మిల్క్, ఫ్లేవర్డ్ మిల్క్ వంటి విలువ ఆధారిత ఉత్పత్తులకు డిమాండ్ తగ్గటం పనితీరు ప్రభావం చూపించిందని హెరిటేజ్ ఫుడ్స్ వెల్లడించింది. అయితే జూన్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనటం కొంతమేరకు కలిసివచ్చిందని పేర్కొంది. కాగా జూన్ త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూలు తొలిసారిగా రూ.1,100 కోట్ల మార్కును అధిగమించాయని తెలిపింది. మరోవైపు ఈ కాలంలో వ్యయాలు కూడా రూ.958.90 కోట్ల నుంచి రూ.1,085.76 కోట్లకు పెరిగినట్లు పేర్కొంది. జూన్ త్రైమాసికంలో వ్యాపారపరంగా కొన్ని సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ కంపెనీ తొలిసారిగా రూ.1,100 కోట్ల రెవెన్యూ మార్కును అధిగమించిందని హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మణి నారా తెలిపారు. కంపెనీ వ్యాపార ఫండమెంటల్స్ పటిష్ఠంగా ఉన్నాయని, దీర్ఘకాలంలో మరింత వృద్ధిని నమోదు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఐస్‌క్రీమ్ ప్లాంట్ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. హెరిటేజ్ నోవాండెల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్ఎన్ఎఫ్‌పీఎల్)లో అదనంగా 44.4 శాతం వాటాలను కొనుగోలు చేసేందుకు బోర్డు ఆమోదం లభించిందని హెరిటేజ్ ఫుడ్స్ పేర్కొంది. ఈ కొనుగోలుతో హెచ్ఎన్ఎఫపీఎల్‌లో కంపెనీ మొత్తం వాటా 94.4 శాతానికి చేరనుంది.

## విప్రో లాభం రూ.3,336 కోట్లు

### ఒక్కో షేరుకు రూ.5 మధ్యంతర డివిడెండ్

**న్యూఢిల్లీ**

దేశంలో నాలుగో అతిపెద్ద ఐటీ కంపెనీ విప్రో ఆర్థిక ఫలితాలు మార్కెట్ అంచనాలను మించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికానికి (క్యూ1) విప్రో ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 9.8 శాతం వృద్ధితో రూ.3,336.5 కోట్లకు పెరిగింది. కొత్త కాంట్రాక్టులు భారీగా దక్కడం ఇందుకు దోహదపడింది. క్యూ1లో సంస్థ ఆదాయం కూడా వార్షిక ప్రాతిపదికన స్వల్ప పెరుగుదలతో రూ.22,134.6 కోట్లకు చేరుకుంది. ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంతో పోలిస్తే మాత్రం విప్రో లాభం 7 శాతం, ఆదాయం 1.6 శాతం తగ్గాయి. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.5 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. ఇందుకు అర్హులైన షేర్‌హోల్డర్లను ఈ నెల 28న రికార్డు చేయనున్న కంపెనీ.. ఆగస్టు 15న డివిడెండ్ చెల్లింపులు చేపట్టనున్నట్లు తెలిపింది.




# లార్డ్స్‌లో వీరోచిత పోరాటం.. ‘మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్’గా జడ్డూ..!

లార్డ్స్‌లో గెలవాల్సిన మ్యాచ్‌ను భారత జట్టు చేజార్చుకుంది. ప్రధాన బ్యాటర్లు విఫలమైన దశలో సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అసమాన పోరాటంతో టీమ్‌ను గెలిపించేందుకు సర్వశక్తులు ఒడ్డాడు. టెయిలెండర్లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పిన అతడు ఇంగ్లండ్ వెన్నులో వణుకుపుట్టించాడు. చరిత్రలో నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడిన జడ్డూ శ్రమకు తగిన గుర్తింపు దక్కింది. ఈ వెటరన్ ప్లేయర్‌ను ఆకాశానికెత్తేసిన ప్రధాన కోచ్ గౌతం గంభీర్ ‘మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్’ (%వీపూ%) ట్యాగ్ ఇస్తున్నామని చెప్పాడు.లార్డ్స్ టెస్టులో ఐదోరోజు భారత టెయిలెండర్లు గొప్ప ప్రదర్శన చేశారు. ముఖ్యంగా జడేజా అద్భుత పోరాటం కనబరిచాడు. అందకే అతడు టీమిండియాకు మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్’ అని గౌతీ అన్నాడు. సహాయక కోచ్ రియాన్ టెన్ డస్కేట్ సైతం ఇదే అభిప్రాయం వెలిబుచ్చాడు. ‘లార్డ్స్ మైదానంలో జడేజా బ్యాటింగ్ వేరే లెవల్‌లో సాగింది. గత రెండు మ్యాచుల్లో అతడు నిలకడగా రాణించాడు. జడ్డూ డ్రెస్సింగ్ రూమ్‌కు ప్రశాంతత తీసుకొచ్చాడు. నేను



కొన్ని ఏళ్లుగా అతడిని గమనిస్తున్నా. జడేజా ఆటలో ఎంతో పరిణతి సాధించాడు. నిఖార్సైన బ్యాటర్‌గా అవతరించాడు’ అని డస్కేట్ వెల్లడించాడు.అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో తొలి టెస్టులో కంగుతిన్న భారత జట్టు బర్మింగ్‌హామ్‌లో పంజా విసిరింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో కదం తొక్కగా.. పేసర్ ఆకాశ్ దీప్ 9 వికెట్లతో ఇంగ్లండ్ నడ్డివిరిచాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో చరిత్రాత్మక విజయంతో సిరీస్ సమం చేసిన టీమిండియా.. లార్డ్స్‌లోనూ ప్రత్యర్థికి దడ పుట్టించింది. కేఎల్ రాహుల్ శతకంతో భారీ స్కోర్‌కు బాటలు వేయగా.. బుమ్రా ఐదు వికెట్లతో బెన్ స్టోక్స్ బృందాన్ని కుప్పకూల్చాడు.రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 192కే ఆలౌట్ చేసి సిరీస్‌లో పైచేయి సాధించే అవకాశాల్ని సృష్టించుకుంది. కానీ, నాలుగో రోజు కార్సే, ఆర్చర్ విజృంభణతో నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఐదో రోజు మిడిలార్డర్ కూడా అదే తడబాటు కొనసాగించగా రవీంద్ర జడేజా (61 నాటౌట్) ఒంటరి సైనికుడిలా పోరాడాడు. ఏడో స్థానంలో క్రీజులోకి వచ్చిన అతడికి నితీశ్, బుమ్రా, సిరాజ్‌లు సహకరించగా విజయానికి చేరువైంది. 22 పరుగులు అవసరమైన వేళ బషీర్ బౌలింగ్‌లో చివరి బంతిని సిరాజ్ సమర్థంగా అడ్డుకున్నాడు. కానీ, బంతి బౌన్స్ అవుతూ లెగ్ సైడ్ వికెట్లను తాకింది. అంతే ఉత్కంట పోరులో గెలుపుతో చరిత్ర సృష్టించాలనుకున్న గిల్ సేన కల చెదిరింది.ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో వరుసగా మూడో హాఫ్ సెంచరీ బాదిన జడ్డూ అరుదైన మైలురాయికి చేరువలో ఉన్నాడు. మరో 58 రన్స్ కొడితే ఇంగ్లండ్‌పై 1,000 పరుగులతో దిగ్గజం గ్యారీఫీల్డ్ సోబర్స్ సరసన చేరుతాడు జడేజా. భారత్, ఇంగ్లండ్‌ల మధ్య జూలై 23న మాంచెస్టర్‌లో నాలుగో టెస్టు జరుగనుంది.

# ప్రజ్ఞానందకు ఊహించని ఓటమి.. సెమీఫైనల్లో అర్జున్

ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఎరిగేసి విశ్వ వేదికపై మరోసారి తన తడాఖా చూపించాడు. ప్రతిష్ఠాత్మక ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లో అదరగొడుతున్న అతడు దర్జాగా సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. లాస్ వేగాస్‌లో శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో ఉజ్బెకిస్థాన్ స్టార్ నొద్రిబెక్ అబ్దుసత్రోవ్‌ను తెలంగాణ కుర్రాడు చిత్తు చేశాడు. అయితే.. వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి రెట్టించిన ఉత్సాహంతో క్వార్టర్స్ చేరిన ప్రజ్ఞానంద మాత్రం అనూహ్యంగా టైటిల్ రేసులో వెనకబడ్డాడు.తన సూపర్ ఆటతో అందర్నీ అబ్బురపరుస్తున్న అర్జున్.. ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్



టూర్‌లోనూ మెరిశాడు. నొద్రిబెక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తూ 1.5-0.5తో గెలుపొందాడు. తన వ్యూహాత్మక ఎత్తుగడలతో ప్రత్యర్థిని మట్టికరిపించి సెమీస్‌లో అడుగుపెట్టి టైటిల్ వేటకు అడుగు దూరంలో నిలిచాడు.గత మ్యాచ్‌లో వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్ కు ముచ్చెమటలు పట్టించిన ప్రజ్ఞానంద సెమీస్ బెర్తు సాధించలేకపోయాడు. క్వార్టర్స్‌లో అతడు కరౌనా చేతిలో 3-4తో పరాజయం చెందాడు. దాంతో, టైటిల్ రేసు నుంచి వైదొలిగాడు. అమెరికా గ్రాండ్‌మాస్టర్లు లెవొన్ అరొనియన్, హన్స్ మొకే నీమన్‌లు సెమీస్‌లో బరిలో నిలిచారు.

# స్పోర్ట్స్

## భారత ఓపెనర్‌కు షాకిచ్చిన ఐసీసీ..

### ఇంగ్లండ్ జట్టు మొత్తానికి జరిమానా..!




క్రికెట్ స్ఫూర్తిని దెబ్బతీసే చర్యలను తీవ్రంగా పరిగణించే అంతర్జాతీయ క్రికెట్ మండలి హద్దు మీరిన ఆటగాళ్లకు జరిమానాలు విధిస్తుంటుంది. ఈ క్రమంలోనే భారత ఓపెనర్ ప్రతికా రావల్ కు ఐసీసీ షాకిచ్చింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో కోడ్‌ను ఉల్లంఘించినందుకు ఓపెనర్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా వేసింది. అంతటితోనే సరిపెట్టకుండా ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. నాట్ సీవర్ బ్రంట్ నేతృత్వంలోని ఆతిథ్య జట్టుకు కూడా భారీ ఫైన్ పడింది. స్లో ఓవర్ రేటు కారణంగా జట్టు సభ్యులకు మ్యాచ్ ఫీజులో 5 శాతం జరిమానా విధించింది ఐసీసీ.జూలై 17న బర్మింగ్‌హమ్‌లో జరిగిన వన్డేలో ప్రతికా మైదానంలో రెండుసార్లు ఐసీసీ కోడ్‌ను ఉల్లంఘించింది. 18వ ఓవర్లో సింగిల్ తీసే క్రమంలో ఇంగ్లండ్ బౌలర్ లారెన్ ఫిలెర్ ను ఢీకొట్టింది. 36 పరుగుల వద్ద ఔటైనా ప్రతీకా కోపాన్ని నియంత్రించుకోలేక సోఫీ ఎకిల్‌స్టోన్‌తో వాగ్వాదానికి దిగింది. దాంతో, రెండు పర్యాయాలు ఐసీసీ నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన విషయాన్ని మ్యాచ్ అనంతరం రిఫరీ ఐసీసీ క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. విచారణ సమయంలో భారత ఓపెనర్ తన పొరపాటును అంగీకరించింది. దాంతో, లెవల్ 1 తప్పిదంగా పరిగణించి ఆమెకు మ్యాచ్ ఫీజులో పది శాతం కోత.. ఒక డీమెరిట్ పాయింట్ విధించారు.

**దీప్తి, జెమీమా మెరుపులతో..**

ఇంగ్లండ్ పర్యటనలో తొలిసారి టీ20 సిరీస్ కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు వన్డే సిరీస్‌పైనా గురి పెట్టింది. తొలి వన్డేలో 259 పరుగుల ఛేదనలో దీప్తి శర్మ (62 నాటౌట్), జెమీమా రోడ్రిగ్స్(48)ల మెరుపులతో అద్భుత విజయంతో సిరీస్‌లో ముందంజ వేసింది హర్మన్‌ప్రీత్ కౌర్ సేన. జూన్ 19న లార్డ్స్ మైదానంలో జరుగబోయే రెండో మ్యాచ్‌లోనూ ఆతిథ్య జట్టును చిత్తు చేసి సిరీస్ పట్టేయాలనే కసితో ఉంది.




# ఆగస్టు 8న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న 'బకాసుర రెస్టారెంట్'

తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఎస్.జె. శివ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని ఎస్.జె. మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని పాటలు, ట్రైలర్‌కు మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా దర్శకుడు ఎస్.జె. శివ మాట్లాడుతూ, హంగర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందరినీ అలరిస్తుందనే నమ్మకం ఉంది. సినిమా ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మీ హృదయాలను హత్తుకునే ఎమోషన్‌ను అందిస్తుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే సంతృప్తిని పొందుతారు అని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ, ఆగస్టు 8న అత్యధిక థియేటర్స్‌లో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నామని వెల్లడించారు. ఈ చిత్రానికి డీఓపీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తండ్.కె.వెంకటేష్, సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ రాజా సీఆర్ తంగాల, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మదూరి మధు లుగా వ్యవహరిస్తున్నారు. 'బకాసుర రెస్టారెంట్' ఆగస్టు 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ వినూత్నమైన కామెడీ ఎంటర్‌టైనర్ ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో వేచి చూడాలి.



# ఆ హీరోతో సినిమా చేస్తే వంద సినిమాలతో సమానం

## మనసులో మాట బయట పెట్టిన నిధి

టాలీవుడ్ లో హాట్ బ్యూటీగా పేరు తెచ్చుకున్న ముద్దుగుమ్మల్లో నిధి అగర్వాల్ ఒకరు. ఇప్పుడు ఈ చిన్నది వరుస సినిమాలతో దూసుకుపోతుంది. మున్నా మైఖేల్ సినిమాతో బాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది ఈ అందాల తార. ఆ తర్వాత తెలుగులో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. అక్కినేని యంగ్ హీరో అఖిల్ తో కలిసి మిస్టర్ మజ్ను, ఆతర్వాత రామ్ పోతినేనితో ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. సవ్యసాచి, మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్, హీరో సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాల్లో ఒక ఒక్క సినిమా ఆ హిట్ అయ్యింది. మొత్తంగా ఈ చిన్నది ఎనిమిది సినిమాలు చేసింది. వాటిలో ఒకే ఒక్క హిట్ అందుకుంది. ఇప్పుడు రెండు పాన్ ఇండియా సినిమాలు చేస్తుంది. వాటిలో పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమా ఒకటి. ఈసినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అలాగే ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ ఈ చిన్నది హీరోయిన్ గా నటిస్తుంది. ఈ రెండు సినిమాల తర్వాత నిధి అగర్వాల్ క్రేజ్ మరింత పెరగనుంది. హరిహరవీరమల్లు సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉంటే తాజాగా హరిహరవీరమల్లు ప్రమోషన్స్ లో నిధి అగర్వాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీలో తెగ వైరల్ అవుతున్నాయి. పవన్ కళ్యాణ్ తో నటించడం గురించి ఆమె మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ చాలా మంచి మనిషి. ఆయనతో సినిమా చేయడం నా అదృష్టం.. పవన్ కళ్యాణ్ తో ఒక్క సినిమా చేసినా అది వంద సినిమాలతో సమానం. ఈ సినిమాలో నా పాత్ర చాలా కీలకంగా ఉంటాయి. సినిమాలో నా పాత్ర పేరు పంచమి. సినిమాలో నా పాత్ర సాహసోపేతంగా ఉంటుంది.



# మూడేళ్ళుగా నా భర్త నన్ను టార్చర్ చేస్తున్నాడు..

## షాకింగ్ విషయం చెప్పిన జెనీలియా

జెనీలియా డిసౌజా..ఒకప్పుడు కుర్రాళ్ళ ఫెవరేట్ హీరోయిన్. చాలా సూపర్ హిట్ సినిమాల్లో నటించి విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. బాయ్స్ సినిమాతో ఈ ముద్దుగుమ్మకు మంచి క్రేజ్ వచ్చింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో మెరిసింది. జెనీలియా పేరు చెప్తే గుర్తొచ్చే సినిమాల్లో బొమ్మరిల్లు ముందు ప్లేస్ లో ఉంటుంది. ఆలాగే సై, ఢీ, హ్యాపీ, ఆరెంజ్ సినిమాల్లో తన నటనతో ఆకట్టుకుంది. ఇక ఈ అమ్మడు బాలీవుడ్ హీరో రితీష్ దేశ్‌ముఖ్ ను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే..ఇద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. పెళ్లి తర్వాత జెనీలియా సినిమాలకు దూరం అయ్యారు. ఆ మధ్య మరాఠీలో ఓ సినిమా చేసింది జెనీలియా. ఇక ఇప్పుడు జూనియర్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కిరీటి హీరోగా నటిస్తున్న జూనియర్ సినిమా నేడు (18న) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాలో జెనీలియా కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా ప్రమోషన్స్ లో జెనీలియా మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారు.

దాదాపు 13ఏళ్ల తర్వాత నేను రీ ఎంట్రీ ఇస్తున్నాను. నా భర్త దర్శకత్వంలో నేను మరాఠీలో వేద్ అనే సినిమా చేశాను. సమంత నటించిన మజిలీ సినిమాకు ఇది రీమేక్. నేను సమంత చేసిన పాత్ర మాత్రమే చేశాను. కానీ ఫుల్ ఫ్లెజ్డ్ కమర్షియల్ రీ ఎంట్రీ ఈ సినిమానే అని చెప్పొచ్చు. 13ఏళ్లుగా నేను నా భర్త, పిల్లలతో ఎంతో సంతోషమైన జీవితాన్ని గడిపాను.. ఇప్పుడు వాళ్లను వల్లే చూసుకుంటున్నారు. పిల్లలు కూడా పెద్దవాళ్ళు అవుతున్నారు. నా భర్త రితేష్ దేశ్ ముఖ్ మూడేళ్ళ నుంచి నన్ను టార్చర్ చేస్తున్నాడు. రీ ఎంట్రీ ఇవ్వు అంటూ రోజూ టార్చర్ చేస్తున్నాడు. అందుకే 13ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇచ్చాను. నన్ను జెనీలియా'గా కాకుండా 'హాసినిగా' గుర్తుపెట్టుకున్నారు. తెలుగులో మళ్లీ తిరిగి నటించాలని ఉంది. అలాగే నాతో పాటు చేసిన హీరోలందరూ ఇప్పుడు మంచి రేంజ్ లో ఉన్నందుకు ఆనందంగా ఉంది అంటూ చెప్పుకొచ్చింది జెనీలియా.

# 15 రోజుల్లో 8 కిలోల బరువు తగ్గిన హీరోయిన్..

## ఆ డైట్ అస్సలు పాటించకండి అంటున్న మాళవిక..

హీరోయిన్ మాళవిక మోహనన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇన్నాళ్లు తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. ఇక ఇప్పుడు రాజా సాబ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయం కాబోతుంది. ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబోలో రాబోతున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. అయితే ఓ సినిమా కోసం మాళవిక కేవలం రెండు వారాల్లోనే 8 కిలోల బరువు పెరిగిందట. అంతకు ముందు 14 రోజుల్లోనే బరువు తగ్గింది. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక.. తన ఫిట్నెస్ సిక్రెట్ రివీల్ చేసింది. ఒక సినిమాలో తన పాత్ర కోసం కేవలం 14 రోజుల్లోనే 8 కిలోల బరువు తగ్గిందట. అది తనకు చాలా కష్టమైన దశ అని చెప్పుకొచ్చింది. తక్కువ కేలరీలు ఉన్న ఆహారం తీసుకున్నానని.. అదే సమయంలో శారీరకంగా చాలా కష్టపడి స్టంట్స్, యాక్షన్ సీన్ రిహార్సల్స్ చేయడం శరీరంపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తాయి తెలిపింది. శరీరంలోని కొవ్వు శాతాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం, కాబట్టి కార్బోహైడ్రేట్లను పూర్తిగా మానేశానని అది చాలా ప్రమాదకరమైనది అని తెలిపింది. ఆ డైట్ ప్లాన్ శరీరంపై దుష్ప్రభావాలను కలిగిస్తుందని.. శక్తిలేకపోవడంతో చాలాసార్లు బలహీనంగా అనిపించిందని.. డాక్టర్ సైతం ఎప్పుడూ హైడ్రేటెడ్ గా ఉండాలని చెప్పారని.. తాను ఫాలో అయిన డైట్ మాత్రం అస్సలు పాటించవద్దని తెలిపింది. ప్రస్తుతం మాళవిక చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. ప్రస్తుతం మాళవిక ప్రభాస్ జోడిగా రాజా సాబ్ చిత్రంలో నటిస్తుంది. హారర్ కామెడీ డ్రామాగా వస్తున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ సైతం కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ ఆకట్టుకుంది. అలాగే ఈ సినిమాపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఈ మూవీతో మాళవిక తెలుగు తెరకు పరిచయం కాబోతుంది.



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492